క్లుప్తంగా

గౌడల ఐక్యతకు 'గోపా' కృషి

● జిల్లా అధ్యక్షుడు అంజనేయులు



జనగామ: గౌడల ఐక్యతకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) పని చేస్తుందని సంఘ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల అంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం జనగామ పట్టణంలో జరిగిన గోపా ఎన్నికల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువ గౌడ జనులందరూ తమ ప్రాంతాల్లో తమ కులంలోని పిల్లలను విద్యావంతులుగా మార్చేందుకు తోడ్పాటునందించాలని కోరారు. సమావేశంలో నాయకులు భైరగోని శ్రీనివాస్ గౌడ్, రాజా సంపత్ గౌడ్ ఉన్నారు. ఇదిలా ఉండగా.. గోపా జనగామ పట్టణ గోపా అధ్యక్షుడిగా గునిగంటి రామకృష్ణ రెండవసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి విశ్వనాథ్ గౌడ్, కోతి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కన్నా శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు పాముకుంట్ల కిరణ్ గౌడ్, అనంతుల అనిల్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పాముకుంట్ల సుధాకర్ గౌడ్, సుధగాని విజయ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు రంగు సుధాకర్ గౌడ్, గైకోటి రాజ్ గౌడ్, కల్లెపు వీరేశ్ గౌడ్, పరకాల శ్రీనివాస్ గౌడ్, మేడిపల్లి కృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు.

గోపా మండల కమిటీ ఎన్నిక



బచ్చన్నపేట: గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) నూతన కమిటీని మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నల్లగోని బాలకిషన్‌గౌడ్, మండల అధ్యక్షుడిగా బొమ్మెన సందీప్‌గౌడ్, గౌరవ సలహాదారుడిగా మూసిని వీరగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ లింగం, ఉపాధ్యక్షులుగా వనెమైన వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్, కోశాధికారిగా భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కక్కెర్ల గణేష్, సంజీవులు, మహేష్‌లను ఎన్నుకున్నారు.

ఎన్నిక

తరిగొప్పుల: యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వగలబోయిన కృష్ణ ఎన్నికయ్యాడు. ఇటీవల నిర్వహించిన ఆన్‌లైన్ ఓటింగ్‌లో అత్యధిక ఓట్లు నమోదు కాగా కృష్ణను ప్రధాన కార్యదర్శిగా శనివారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తానన్నారు.

సోషల్ మీడియా మండల అధ్యక్షుడిగా రాజు యాదవ్

పాలకుర్తి: అఖిల భారత యాదవ మహాసభ సోషల్ మీడియా మండల అధ్యక్షుడిగా మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన జక్కుల రాజు యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజ్ యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన వారికి కృతజతలు తెలిపారు.

'అభ్యంతరాలుంటే తెలియజేయండి'

పాలకుర్తి: వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల్లో ఓటరు లిస్టులను ప్రదర్శిస్తున్నామని అభ్యంతరాలుంటే ఈనెల 12వ తేదీ లోపు తెలియజేయాలని ఎంపీడీఓ రాములు తెలిపారు. శనివారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శించి మాట్లాడారు. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్ బాల్దె సోమయ్య మృతి



జనగామ: లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ పూర్వ అధ్యక్షుడు లయన్ బాల్దె సోమయ్య (65) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతూ కన్నుమూశారు. మృతుడు జనగామ పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడిగా, మున్సిపల్ కౌన్సిలర్, ప్రస్తుతం కురుమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కురుమ సంఘానికి ఎన్నో సేవలు అందించిన సోమయ్య మృతి కురుమ సమాజానికి తీరని లోటని పలువురు అన్నారు. రాజకీయ నాయకులు, లయన్స్ ప్రముఖులు ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని 10 గొర్రెలు మృతి

పాలకుర్తి: బమ్మెరలో గొర్ల కాపరి జిట్టబోయిన లచ్చయ్య గొర్రెల మందను తీసుకుని రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని పది గొర్రెలు మృతి చెందాయి. గొర్రెలను ఢీకొట్టిన వాహనం వెంటనే వెళ్లిపోయిందని లచ్చయ్య తెలిపారు. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

జాతీయ రహదారిపై సొబగులు

● నిడిగొండ బ్రిడ్జి వద్ద ఆకట్టుకుంటున్న రాణిరుద్రమదేవి విగ్రహం



నిడిగొండ రైల్వే బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన రాణిరుద్రమదేవి విగ్రహం

రఘునాథపల్లి: హనుమకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నయా సొబగులు అద్దుతున్నారు. రోడ్డు మధ్యలో పచ్చందాలు, విరబూసిన పూలతో పాటు ఓరుగల్లు చరిత్రను చాటేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నిడిగొండ రైల్వే బ్రిడ్జి వద్ద కాకతీయుల పౌరుషం రాణి రుద్రమదేవి విగ్రహం చూపరులను ఆకట్టుకుంటోంది. జనగామ నుంచి హనుమకొండ వైపు వెళ్లే హైవేలోని నిడిగొండ బ్రిడ్జి వద్ద ఖాళీ స్థలంలో పచ్చదనం, పూల మొక్కలపై గుర్రంపై స్వారీ చేస్తూ కత్తి చేబూనిన రాణిరుద్రమదేవి విగ్రహం రాజసం ఉట్టిపడేలా ఉంది. హైవేపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు కాకతీయుల కళాతోరణంలో ఉన్న రుద్రమదేవి విగ్రహాన్ని వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు.

నిబంధనల మేరకు ఎరువులు విక్రయించాలి

● మండల వ్యవసాయ అధికారి దివ్య

దేవరుప్పుల: ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య అన్నారు. శనివారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధిగా దుకాణ యజమానులు క్రయ విక్రయాల రికార్డు నమోదు చేయాలన్నారు. నిర్దేశిత ధరల కంటే ఎక్కువ విక్రయించడం, స్టాకు ఉన్నా లేనట్టు వ్యవహరించే తీరు కనిపిస్తే చర్యలు అనివార్యమన్నారు. విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే రైతులకు విధిగా తగు వివరాలతో రశీదులు అందజేయాలని సూచించారు.

క్రైస్తవులకు అండగా ఉంటా..

● ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే, పాస్టర్లు

జనగామ: గూడు లేని నిరుపేద పాస్టర్లకు ఇళ్లు ఇప్పించే బాధ్యత తీసుకుని వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఉస్మపుర సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండగను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాస్టర్లకు పక్కా గృహాల మంజూరు విషయమై కలెక్టర్‌తో మాట్లాడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే పార్థన చేశారు.

పరామర్శ

శామీర్‌పేట మాజీ సర్పంచ్ కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మున్సిపల్ మాజీ కౌన్సి లర్ బాల్దె సోమయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

బడుగుల ప్రభుత్వం కాంగ్రెస్

● డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

నర్మెట: బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కాంగ్రెస్ మాత్రమే అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డితో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, గొల్లపల్లి కుమార స్వామి, బైరగోని అంజయ్య, వంగ భూపాల్ రెడ్డి, బైరగోని సురేందర్, బాల్‌సింగ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ సారంగపాణి

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడలతో మానసిక ఉల్లాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణి అన్నారు. సీఎం కప్‌లో భాగంగా మండలంలోని ఛాగల్లు జెడ్పీఎస్ఎస్‌లో గ్రామస్థాయి కబడ్డీ, వాలీబాల్ ఎంపికలను పీడీ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సారంగపాణి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఛాగల్లు గ్రామం నుంచి విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు రంజిత్, ప్రసాద్, ప్రకాష్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, కొంతం చిరంజీవి, పొన్న రాజేష్, చేపూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

ట్రాలీ ఆటోను ఢీ కొట్టిన కారు

● దంపతులకు తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: హనుమకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిలోని కోమల్ల టోల్‌ప్లాజా సమీపంలో ఓ గుర్తు తెలియని కారు ముందు వెళ్తున్న ట్రాలీ ఆటోను ఢీ కొన్న ఘటనలో దంపతులకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన గట్టు యాదగిరి-పుష్పలత దంపతులు వారి ట్రాలీ ఆటోలో హైదరాబాద్‌లో ఉన్న కూతురుకు బియ్యం తీసుకుని వెళ్తున్నారు. టోల్‌ప్లాజా దాటాక వెనుక నుంచి వచ్చిన కారు ట్రాలీ ఆటోను ఢీ కొట్టింది. దీంతో ట్రాలీ అదుపు తప్పి రోడ్డు పక్కన నిలిచి ఉన్న మరో కారును ఢీ కొట్టి బోల్తా పడింది. దీంతో ట్రాలీలో ఉన్న పుష్పలతకు తీవ్ర గాయాలు, యాదగిరికి స్వల్ప గాయలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని గాయాలైన దంపతులను 108లో జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని కారు ఆచూకి తెలుసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



చిల్పూరు: శిలాఫలకం ఆవిష్కరణలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి తదితరులు

చిల్పూరు: గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని లింగంపల్లిలో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. చిల్పూరు మండలంలో ఎత్తయిన ప్రాంతాలుగా ఉండి సాగునీటి వసతులు లేని లింగంపల్లి, కొండాపూర్, శ్రీపతిపల్లి గ్రామాల చెరువులను వచ్చే 6 నెలల్లో దేవాదుల నీటితో నింపేందుకు చర్యలు చేపడతామన్నారు. ఇదిలా ఉండగా.. అభివృద్ధి పనులు చేయాలని వస్తే ఒకరిద్దరు అనవసర రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మధుసూదన్, ఆర్‌ఐ శ్రీనివాస్, పీఆర్‌ఏఈ పంతంగి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ లావణ్యశిరీష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన రంగు మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని శ్రీహరి పరామర్శించారు.

త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

జఫర్‌గఢ్: స్థలాలు ఉండి ఇళ్లు లేని పేదలకు త్వరలో ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఉప్పుగల్లు, మాసిరెడ్డిగూడెం, తీగారం, జఫర్‌గఢ్ గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడంతో పాటు పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీలు గత పదేళ్లలో రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గంలో ఏడాది కాలంలో ఇప్పటి వరకు 5వేలకు పైగా కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. రూ.200 కోట్లతో మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మండల ప్రత్యేక అధికారి రాధకిషన్, తహసీల్దార్ శంకరయ్య, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి

● ఎస్ఎఫ్ఐ నాయకులు



జనగామరూరల్: తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్, ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం, ఇంటర్ బోర్డు అధికారులు స్పందించడం లేదన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. యాకన్నరాథోడ్, ఆర్య, కీర్తన, సోహెల్, అర్మన్, శ్రీనాథ్, కావ్య, శృతి, స్నేహ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పాలకుర్తి టౌన్: మండల కేంద్రానికి చెందిన టీబీబీఏ జిల్లా అధ్యక్షుడు, టీఆర్ఎస్ నాయకుడు కత్తుల రామచందర్‌యాదవ్ శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల పట్ల రాహుల్‌గాంధీ ఉన్న నిబద్ధత, అంకిత భావానికి, కాంగ్రెస్ పార్టీ విధి విధానలు నచ్చి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కొడకండ్ల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఐఈ జిల్లా కోఆర్డినేటర్ నర్సింహారావు కోరారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన క్రీడోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి, ఎంఈఓ గ్రేస్‌ఖజీయారాణి, హెచ్‌ఎంలు వెంకటాద్రి, ప్రభాకర్, సుధాకర్, ఐఈఆర్‌పీలు అబ్బసాయిలు, శ్రీలతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన, ప్రజావిజయోత్సవ వేడుకల్లో భాగంగా నేడు మడికొండలో పార్టీ నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సత్యసాయి కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాల వేడుకల సభకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్వినిరెడ్డి అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. సభకు నియోజకవర్గ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు



దేవరుప్పుల: గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి మండలంలోని పొట్టిగుట్టతండా పరిధిలో మూడు విమల ఇంట్లో గుడుంబా తయారు చేస్తున్న విషయమై సమాచారం మేరకు తనిఖీ చేయగా 100 లీటర్ల బెల్లం పానకం నిల్వలు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. తదుపరి చర్యల కోసం ఎక్సైజ్‌శాఖకు అప్పగించినట్టు తెలిపారు. గుడుంబా తయారు చేసినా అమ్మకాలు చేపట్టినా ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలీసులు కానిస్టేబుళ్లు యాకేష్, అంజనేయులు, ప్రవీణ్ పాల్గొన్నారు.

తరగతులకు హాజరయ్యేలా చూడాలి

జఫర్‌గఢ్: ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాల తరగతులకు హాజరయ్యేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు తరలిన నాయకులు

బచ్చన్నపేట: పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభకు మండల కేంద్రం నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రారంభమై ఏడాది ముగుస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంబురాలను జరుపుకుంటున్నారని తెలిపారు. ఇజ్జగిరి రాములు, జంగిలి స్వామి, సురేష్, ఇప్ప శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, భూమయ్య, వెంకట్ రెడ్డి, కృష్ణ, యాదిరెడ్డి ఉన్నారు.

బియ్యం అందజేత

పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన మారోజు శంకరాచారి-సునీతల కుమార్తె అఖిల వివాహానికి

సంక్షిప్త సమాచారం

రూ.50 కిలోల బియ్యాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహాచారి అందజేశారు. సాంబాచారి, యాకస్వామి, గాంధారి సంపత్, శ్రీనివాస్,కనకాచారి, దేవేంద్రాచారి పాల్గొన్నారు.

సన్మానం



పాలకుర్తి టౌన్: ఏపీజీవీబీ పాలకుర్తి బ్రాంచ్‌లో 20 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రమోషన్ పొంది స్టేషన్‌ఘన్‌పూర్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్తున్న మండల కేంద్రానికి చెందిన చాట్ల శ్రీనివాస్‌ను శనివారం రాత్రి మేనేజర్ సమీరకుమార సన్మానించారు. ఈ సందర్భంగా మెనేజర్ మాట్లాడుతూ బ్యాంక్‌లో ఎంతో కాలంగా శ్రీనివాస్ సమయపాలన, క్రమశిక్షణ, విధి పట్ల నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. వరప్రసాద్, ఊర్మిళ, అశ్విని,రవళి పాల్గొన్నారు.

దేవస్థాన డైరెక్టర్‌కు..

బచ్చన్నపేట: కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్‌గా నియమితులైన బండనాగారం గ్రామానికి చెందిన కొప్పురపు జయప్రకాశ్‌రెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసి బొకే అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ తనకు పదవీ రావడానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇజ్జగిరి రాములు, జంగిలి స్వామి, ఏళ్ల రాజిరెడ్డి, ఇప్ప శ్రీధర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి చెందిన చల్ల ప్రమీల అనారోగ్యంతో బాధపడుతోంది. కాగా, సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ ఆస్పత్రి ఖర్చులకు రూ.5వేల సాయం శనివారం అందజేశారు. మల్ల సిద్ధిరాములు, శ్రీకాంత్, సంతోష్ ఉన్నారు.

నివాళి

రఘునాథపల్లి: శ్రీమన్నారాయణపురంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లూరి భిక్షపతి తండ్రి గొల్లూరి ముత్తయ్య (68) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శ్రీమన్నారాయణపురం చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మేకల నరేందర్, గంగిడి లక్ష్మారెడ్డి, మద్దూరి బాలరాజు, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పరామర్శ

శ్రీమన్నారాయణపురం గ్రామ పెద్ద మాచర్ల యాదగిరిగౌడ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామ గంగ, యమున, కృష్ణవేణి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లావణ్యశిరీష్‌రెడ్డి పరిశీలించారు. మొదట కొనుగోలు కేంద్రంలో నిల్వ చేసిన ధాన్యం చోరీ జరిగిన రైతు భోగం రాజయ్యతో మాట్లాడారు. అనంతరం నిర్వాహకులతో ఇకనుంచి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కాగా, నిర్వాహకులు మాట్లాడుతూ ధాన్యం చోరీ జరగలేదని కుక్కలు తోడడంతో చిందరవందర అయ్యాయన్నారు. ఈ విషయంపై డీఆర్‌డీఏ పీడీకి వివరించినట్లు తెలిపారు. సురేష్, మల్లారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, యశ్వంతరెడ్డి, పసుల వెంకటేష్, లింగారెడ్డి, కొంగరి రవి ఉన్నారు.

గడ్డి వాము దగ్ధం

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామంలో సంగి రమేశ్‌కు చెందిన గడ్డి వాముకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కాలిబూడిదై రూ. 30 వేల నష్టం జరిగింది. ఇటీవలే వరి పంట కోసి గడ్డిని కుప్ప చేశాడు. శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు గడ్డివాముకు నిప్పు అంటుకోవడంతో చుట్టు పక్కల రైతుల సాయంతో ఆర్పేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. బాధితుడిని ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు రంగు రవి అధికారులను కోరారు.

'సీపీఎం నుంచి ఉప్పునూతల మల్లయ్య బహిష్కరణ'

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ అయిన ఉప్పునూతల మల్లయ్యను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. కొంతకాలం నుంచి మల్లయ్య పార్టీ నిర్మాణానికి విరుద్ధంగా పని చేయడంతో పాటు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. వేల్పుల రవి, ముక్కెర గంగరాజు, వడ్లకొండ రాజు, నక్క యాకయ్య పాల్గొన్నారు.

'చర్య తీసుకోవాలి'

పాలకుర్తి టౌన్: వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్య తీసుకోవాలని పాలకుర్తి వెలమ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మురళిధర్‌రావు, వీమానేని భూజంగారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన

చిల్పూరు: కేజీబీవీలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వస్తే ఎస్ఓ ప్రశాంతి అనుమతి లేనిదే లోనికి రావొద్దనడం ఎంత వరకు సమంజసమని సమస్యలు తెలుసుకోడానికి అనుమతులు కావాలా అంటూ బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్వీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా శనివారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జ్ గదరాజు చందు ఆధ్వర్యంలో మండలంలోని రాజవరం గ్రామ సమీపంలోని కేజీబీవీలో విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగామ యాదగిరితో కలిసి పాఠశాల వద్దకు రాగా ఎస్ఓ అనుమతించక పోవడంతో నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఏఎస్సై జయకుమార్ సిబ్బందితో వచ్చి వారిని పోలీస్ స్టేషన్ తరలించారు.

సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జనగామ: పట్టణంలోని బాణాపురం అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన పూజారి కాసోజు రాజేశ్వరాచార్యులు మంత్రోచ్ఛరణల నడుమ శ్రీవల్లి దేవసేన, సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. సుబ్రమణ్యషష్టిని పురస్కరించుకుని తెల్లవారు జామున 4.05 గంటలకు సుప్రభాతసేవ, 4.30 గణపతిహోమం, 6.05 గం టలకు అష్టోత్తర కళాభిషేకం, మధ్యాహ్నం మహానివేదన నిర్వహించారు. రాత్రి 7.15 ముహూర్త సమయంలో కల్యాణ మహోత్సవ తంతును నిర్వహించారు. ఈ వేడుకలను కనులారా తిలకించేందుకు భక్తులు, అయ్యప్ప మాలధారులు తరలివచ్చారు.

సోమేశ్వర ఆలయంలో..

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకొని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యశ్వరస్వామి వారి కల్యాణమహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. చండిక అమ్మవారి ఆలయంలో కల్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా కల్యాణం జరిగింది. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయల ఈఓ సల్వాది మోహన్‌బాబు, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నవసమాజ స్థాపనకు కృషి

● పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్



మాట్లాడుతున్న ఆనంద్

జనగామ రూరల్: నవసమాజ స్థాపన కోసమే ప్రజానాట్యమండలి ఆటపాటలతో అహర్నిశలు కృషి చేస్తుందని పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ అన్నారు. ఈనెల 27, 28వ తేదీల్లో స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్‌లో జిల్లాస్థాయి ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పీఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబరాజు యాదగిరి, అహల్య, గోపి, జోగు ప్రకాష్, విజయేందర్, పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

చిల్పూరు: ఈనెల 27, 28న స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. కృష్ణాజీగూడెం లో శనివారం ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిగాల రమేష్, సాదం రమేష్, సంపత్, కుమార్, రామరాజు, రవి, రాజు పాల్గొన్నారు.

రికవరీ డబ్బులు చెల్లించాలి

● ఈజీఎస్ ఏపీఓ కృష్ణ

బచ్చన్నపేట: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన సామాజిక తనిఖీ ప్రజా వేదికల్లో పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు రికవరీ డబ్బులను తిరిగి చెల్లించాలని ఈజీఎస్ ఏపీఓ కృష్ణ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఆలింపూర్‌రూ.11,239, బచ్చన్నపేట రూ.24,587, బండనాగారం రూ.3,945, బసిరెడ్డిపల్లి రూ.10,255, బోనకొల్లూర్ రూ.3,306, చిన్నరామన్‌చర్ల రూ.15,012, దబ్బగుంటపల్లి రూ.816, గంగాపూర్ రూ.514, గోపాల్‌నగర్ రూ.14,189, ఇటుకాలపల్లి రూ.7304, కేసిరెడ్డిపల్లి రూ.4,610, కొడవటూర్ రూ.15,394, కొన్నె రూ.16,025, లక్ష్మాపూర్ రూ.48,265, లింగంపల్లి రూ.1863, మన్‌సాన్‌పల్లి రూ.1,52,817, నాగిరెడ్డి పల్లి రూ.2,694, నక్కవానిగూడెం రూ.6,070, నారాయణపురం రూ.2,279, పడమటికేశ్వాపూర్ రూ.17,480లు, పోచన్నపేట రూ.1,508, రామచంద్రాపూర్ రూ.41,131, సాల్వాపూర్ రూ.8,518, తమ్మడపల్లి రూ.7,734, వీఎస్ఆర్‌నగర్ రూ.16,205 రికవరీ చెల్లించాలని అన్నారు. ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు సకాలంలో డబ్బులను చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పలువురు పాల్గొన్నారు.

తెగి పడిన 11 కేవీ విద్యుత్ తీగ

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ మత్తడి వద్ద శనివారం ఉదయం 11 కేవీ విద్యుత్ తీగ తెగి కింద పడింది. జన సంచారం ఉండే రహదారిపై ఆ సమయంలో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. మత్తడి వద్ద రహదారిపై విద్యుత్ తీగ తెగి కిందపడటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తెగిన తీగ గిరబోయిన శ్రీను ఇంటిపై పడటంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భయకంపితులయ్యారు. ఇంటిపై తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని శ్రీను ఆరోపించారు. తీగ కింద పడిన వెంటనే అధికారులకు సమాచారమిచ్చామని, సిబ్బంది వచ్చి తెగిన వైరు సరి చేశారన్నారు. ఇంటిపై తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని ఏఈకి ఫోన్‌లో విన్నవిస్తే.. డీఈ వద్దకు వెళ్లండంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారని.. ఉన్నతాధికారులు స్పందించి ఇంటిపై ప్రమాదకరంగా ఉన్న తీగలను తొలగించాలని ఆయన కోరారు.